


# మండలములు

**సృష్టి కర్తయైన యేసయ్య కు మహిమ కలుగును గాక!**

**దేవుడు ఈ సృష్టిని నిర్మించినప్పుడు మండలాకరములో నిర్మించారు:**

1. **మహా జలమండలము: సామె 9:27** ఆయన ఆకాశవిశాలమును స్థిరపరచినప్పుడు మహాజలముల మీద మండలమును నిర్ణయించినప్పుడు నేనక్కడ నుంటిని.
2. **భూమండలము : ద్వితీ 31:1** ఆకాశమండలమా, చెవినొగ్గుము; నేను మాటలాడుదును భూమండలమా, నా నోటిమాట వినుము.

   **యెషయా 40:22** ఆయన భూమండలము మీద ఆసీనుడైయున్నాడు దాని నివాసులు మిడతల వలె కనబడుచున్నారు. ఒకడు తెరను విప్పినట్లు ఆయన ఆకాశవైశాల్యమును వ్యాపింపజేసెను ఒకడు గుడారము వేసినట్లు ఆయన దానిని నివాస స్థలముగా ఏర్పరచెను.
3. **వాయు మండలము : ఎఫెసి 2:2** మీరు వాటిని చేయుచు, వాయు మండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి యీ ప్రపంచ ధర్మముచొప్పున మునుపు నడుచుకొంటిరి.

   వాయు మండల అధిపతి, అవిధేయులను ప్రేరేపించు శక్తిని అధిపతి.
4. **మేఘ మండలము : యెషయా 14:14** మేఘమండలము మీది కెక్కుదును మహోన్నతునితో నన్ను సమానునిగా చేసికొందును అని నీవు మనస్సులో అనుకొంటివిగదా?
5. **ఆకాశ మండలము : ద్వితీ 32:1** ఆకాశమండలమా, చెవినొగ్గుము; నేను మాట లాడుదును భూమండలమా, నా నోటిమాట వినుము.

   **ఎఫెసి 4:10** దిగినవాడు తానే సమస్తమును నింపునట్లు ఆకాశ మండలములన్నిటి కంటె మరి పైకి ఆరోహణమైన వాడునైయున్నాడు.

- **ఆకాశ మండలపు కట్టడలు: యోబు 38:33** ఆకాశమండలపు కట్టడలను నీవెరుగుదువా? దానికి భూమి మీద గల ప్రభుత్వమును నీవు స్థాపింపగలవా?
- **ఆకాశ మండల మందున్న దురాత్మ సమూహము : ఎఫెసి 6:12** ఏలయనగా మనము పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానులతోను, అధికారులతోను, ప్రస్తుత అంధకార సంబంధులగు లోక నాధులతోను, ఆకాశమండలమందున్న దురాత్మల సమూహములతోను పోరాడుచున్నాము.

  **యెహె 1:22** మరియు జీవుల తలలపైన ఆకాశమండలము వంటి విశాలతయున్నట్టుండెను. అది తళతళలాడు స్ఫటికముతో సమానమై వాటి తలలకు పైగా వ్యాపించి యుండెను.




**యెహె 10:1** నేను చూచుచుండగా కెరూబులకు పైగానున్న ఆకాశమండలము వంటి దానిలో నీలకాంతమయమైన సింహాసనమువంటి దొకటి అగుపడెను.

6. **శూన్య మండలము : యోబు 26:7** శూన్యమండలముపైని ఉత్తరదిక్కునను్న ఆకాశవిశాలమును ఆయన పరచెనుశూన్యముపైని భూమిని వ్రేలాడచేసెను.
7. **పరమండలము : 2 సమూ 22:8** అప్పుడు భూమి కంపించి అదిరెను. పరమండలపు పునాదులు వణకెను. ఆయన కోపింపగా అవి కంపించెను.




**మీకు అర్థం కావడము కొరకు పై చిత్ర పటాన్ని ఊహించి వేయడమైనది**